కల్యాణి హాస్పిటల్‌కు నోటీసులు

వరంగల్, జనవరి 10 : హనుమకొండలోని కల్యాణి ఆస్పత్రికి నోటీసులు జారీ అయ్యాయి. సరైన వైద్యం అందలేదని బీమారం ప్రాంతానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌వో అప్పయ్య ఆస్పత్రిలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించడం లేదని గుర్తించి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దవాఖానలో వైద్యుల వివరాలు, ఫీజులు, ల్యాబ్ ఫీజుల వివరాలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయనందుకు యాజమాన్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఫిర్యాదుదారుడి కేస్‌షీట్‌ను అందజేయాలని ఆదేశించారు. దీంతో పాటు హైదరాబాద్‌లో వైద్యం చేసిన ఏఐజీ హాస్పిటల్‌కు కేస్‌షీట్ ఇవ్వాలని నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. వారం రోజుల్లో నోటీసులకు సమాధానం చెప్పాలని ఆదేశించారు. స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్ ఉన్నారు.

విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని, వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.7200 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేశ్, అజయ్, రాహుల్, మల్లేశ్, సందీప్, ప్రణయ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కాంస్య పతక విజేతకు సీపీ అభినందన

కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న సీపీ

సుబేదారి, జనవరి 10 : గత నెల హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ అథ్లెటిక్స్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ సాయిరాం 5కిలోమీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించాడు. కాగా, కానిస్టేబుల్‌ను సీపీ అంబర్ కిశోర్ ఝా శుక్రవారం అభినందించారు. ఆర్ఐ అడ్మిన్ స్పర్జన్‌రాజ్ పాల్గొన్నారు.

పల్లెపోరు.. ముమ్మర కసరత్తు

- జీపీ ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులు
- జిల్లా ఉన్నతాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ

హనుమకొండ, జనవరి 10 : పల్లెపోరుకు జిల్లా యంత్రాంగం ముమ్మర కసరత్తు చేస్తున్నది. ఇప్పటికే గ్రామాలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. బ్యాలెట్ పేపర్లు ప్రింటింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న పోలింగ్ సామగ్రిని మండల కార్యాలయాలకు పంపించారు. ఎన్నికల ఏర్పాట్లు, పర్యవేక్షణకు 12మందిని జిల్లా స్థాయి ఉన్నతాధికారులను నోడల్ ఆఫీసర్స్‌గా నియమించారు. జిల్లాలోని మొత్తం 14 మండలాల్లో హనుమకొండ, కాజీపేట పట్టణ పరిధిలో ఉండగా, గ్రామీణ ప్రాంతంలో 12 మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లోని 210 గ్రామ పంచాయతీల్లో మొత్తం 1,986 వార్డుల్లో 3,70,932 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో పురుషులు 1,81,012 మంది, మహిళలు 1,89,918 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారు. అలాగే 1,986 పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. 2019లో మూడు విడుతలుగా ఎన్నికలు జరుగగా, ఈ సారి ఎన్ని విడుతలుగా నిర్వహిస్తారో నిర్ణయించలేదని పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు.

12 మంది నోడల్ అధికారుల నియామకం..

ఎన్నికల ఏర్పాట్లు, పర్యవేక్షణకు 12 మంది జిల్లా స్థాయి ఉన్నతాధికారులను జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రధానంగా మ్యాన్‌పవర్, బ్యాలెట్ బాక్స్, రవాణా మేనేజ్‌మెంట్, సిబ్బందికి శిక్షణ, ఎన్నికల సామగ్రి, ఎంసీసీ అండ్ ఎక్స్‌పెండిచర్ అకౌంట్స్ పర్యవేక్షణ, అభ్యర్థుల వ్యయాల పరిశీలన, బ్యాలెట్ పేపర్లు, మీడియా కమ్యూనికేషన్, ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణ, రిపోర్ట్స్ అండ్ రిటర్న్స్ పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించారు.

1.	మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్	బీ సత్యనారాయణరెడ్డి, సీపీవో, హనుమకొండ
2.	బ్యాలెట్ బాక్స్ మేనేజ్‌మెంట్	ఎం విద్యాలత, జడ్పీ సీఈవో, హనుమకొండ ఎండీ షఫియొద్దీన్, డీఎల్‌పీవో పరకాల
3.	రవాణా మేనేజ్‌మెంట్	జీ వేణుగోపాల్, డీటీవో, హనుమకొండ
4.	ట్రైనింగ్ మేనేజ్‌మెంట్	డీ వాసంతి, డీఈవో, హనుమకొండ
5.	మెటీరియల్ మేనేజ్‌మెంట్	ఆర్ బాలరాజు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, హనుమకొండ
6.	ఎంసీసీ, ఎక్స్‌పెండిచర్, అకౌంట్స్	మేన శ్రీను, డీఆర్డీవో, హనుమకొండ
7.	ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్	సునయన చౌహాన్, డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఆడిట్ ఆఫీస్
8.	నోడల్ ఆఫీసర్ ఫర్ అబ్జర్వర్	కే చంద్రశేఖర్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్
9.	బ్యాలెట్ పేపర్స్	రవి, డిప్యూటీ కలెక్టర్
10.	మీడియా కమ్యూనికేషన్	భానుప్రసాద్, డీపీఆర్వో, హనుమకొండ
11.	హెల్ప్‌లైన్, ఫిర్యాదుల స్వీకరణ	కేవీ నారాయణ, వెటర్నరీ, పశు సంవర్థక శాఖ అధికారి
12.	రిపోర్ట్స్ అండ్ రిటర్న్స్	ఆర్ గంగాభవానీ, డీఎల్‌పీవో, హనుమకొండ

ఐనవోలు జాతరకు బల్దియా పారిశుధ్య కార్మికులు

వరంగల్, జనవరి 10 : ఐనవోలు మల్లన్న జాతరలో పారిశుధ్య సేవలు అందించేందుకు బల్దియా నుంచి కార్మికులు వెళ్లనున్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి వారం రోజుల పాటు జాతరలో పనులు చేయనున్నారు. జాతరకు బల్దియా నుంచి 100 మంది పారిశుధ్య కార్మికులతో పాటు 20 మంది అర్బన్ మలేరియా కార్మికులు వెళ్లనున్నారు. వీరితో పాటు నలుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, 10 మంది జవాన్లు, నలుగురు హెల్త్ అసిస్టెంట్లు, శానిటరీ సూపర్‌వైజర్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ జాతరలో విధులు నిర్వర్తించనున్నారు. అలాగే చెత్త తరలించేందుకు బల్దియా పారిశుధ్య వాహనాలను జాతరలో వినియోగించనున్నారు. 6 స్వచ్ఛ ఆటోలు, 3 ట్రాక్టర్లు, 2 మొబైల్ టాయ్‌లెట్ వాహనాలను జాతరకు పంపించనున్నట్లు సీఎంహెచ్‌వో రాజారెడ్డి తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలన్న లక్ష్యంతో మేయర్ గుండు సుధారాణి ఆదేశాలతో కార్మికులతో పాటు వాహనాలను జాతరకు పంపిస్తున్నామని చెప్పారు.

వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జనవరి 10 : వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్‌లో పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 114.44 కోట్ల లక్ష్యం కాగా, ఇప్పటి వరకు కేవలం రూ. 42.59 కోట్లు మాత్రమే వసూళ్లు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పన్నుల సేకరణపై కార్యాచరణ రూపొందించుకొని జనవరి 31 నాటికి 60 శాతం పన్నుల వసూలు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేశ్, ఆర్‌వోలు శ్రీనివాస్, షహజాదీ బేగం, యూసుఫొద్దీన్ పాల్గొన్నారు.

'మేధావుల సదస్సు జయప్రదం చేయండి'

హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యునివర్సిటీలో జరిగే మేధావుల సదస్సు, ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగబోయే 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' దండోరా సాంస్కృతిక మహాప్రదర్శన విజయవంతం చేయాలని కేయూ బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్, బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి దుప్పటి కిశోర్ పిలుపునిచ్చారు. కేయూ అతిథి గృహంలో జరిగిన విద్యార్థి సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ పాల్గొన్నారు.

ఆర్బిట్‌లో వివేకానంద జయంతి వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

హసన్‌పర్తి, జనవరి 10 : దేశం గొప్పతనాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ పాఠశాలలో ఆర్బిట్, జేడీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి, కో ఆర్డినేటర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, రామకృష్ణ సేవా సమితి సభ్యులు లక్ష్మణాచార్య, చిట్టిరెడ్డి హారికా భగవాన్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, మధుకర్, కల్యాణి పాల్గొన్నారు.

మార్కెట్ పాలకవర్గ సమావేశం

మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ సునంద

ఆత్మకూరు, జనవరి 10 : రైతుల సంక్షేమం కోసం పాలకవర్గం కృషి చేస్తుందని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బీరం సునంద-సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మార్కెట్ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్కెట్ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలన్నారు. వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, సభ్యులు కాడబోయిన రమేశ్‌యాదవ్, పిట్టల రాజేందర్, షేక్ నవీర్, సోనబోయిన రవి, దామెర శంకర్, లక్కిడి సుజాత, ముంద్రాతి భిక్షపతి, పల్లె దయాకర్, గౌరి రాజిరెడ్డి, జాడి రాజీవ్‌గాంధీ, పాడి గణపతిరెడ్డి, సీహెచ్ భానుప్రకాశ్, పీఏసీఎస్ చైర్మన్ జనగాం ప్రభాకర్, కమిటీ కార్యదర్శి సురేఖ పాల్గొన్నారు.

11న యుద్ధవీరుడు వడ్డే ఓబన్న జయంతి

హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : స్వాతంత్ర్య సమర యుద్ధవీరుడు వడ్డే ఓబన్న 218వ జయంతి ఈ నెల 11న ఉదయం 9.30 గంటలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మణ్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

4సీ. నిఖిల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు నిఖిల్

హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : చెన్నైలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి కే నిఖిల్ పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఖమ్మంలో జనవరి 3 నుంచి 5 వరకు కాకతీయ ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా నిఖిల్ జట్టు విజయానికి శ్రమించాడని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

కాజీపేట, జనవరి 10 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. కాజీపేట పట్టణం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా 'రోడ్డు భద్రత పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం' అనే నినాదంతో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నాగబాబు, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

న్యూశాయంపేట, జనవరి 10 : న్యూశాయంపేట నుంచి భట్టుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వేట్రాక్ వల్ల ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ కార్పొరేటర్ మామిండ్ల రాజు రైల్వే ఉన్నతాధికారులకు శుక్రవారం వినతిపత్రం అందించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రారంభం తర్వాత ఇంకా ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతుందని, వెంటనే బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ఆత్మకూరు, జనవరి 10 : చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన ఉండాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం పెద్దాపురం గ్రామంలో సఖీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖీ సెంటర్ 24 గంటలు పని చేస్తుందన్నారు. సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో కేస్ వర్కర్ భారతి, యశోద పాల్గొన్నారు.

వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

పరకాల, జనవరి 10 : యువత, విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆర్డీవో నారాయణ అన్నారు. పరకాల సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలోని శక్తి స్థల్ వద్ద నేషనల్ యూత్ డే నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సౌమిత్రి లక్ష్మణాచారి, సీఐ క్రాంతికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ స్వప్న, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్, సభ్యులు సారంగపాణి, జయంత్‌లాల్, వెంకటేశ్వర్లు, వీరేశ్‌రావు పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల ముగ్గుల పోటీలు

మహిళకు బహుమతి అందజేస్తున్న డీటీసీ శ్రీనివాస్

హసన్‌పర్తి/కమలాపూర్/శాయంపేట, జనవరి 10 : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హనుమకొండ ఆర్టీఏ కార్యాలయంలో డీటీసీ పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. రోడ్డు భద్రత, మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని, అతి వేగం హానికరం వంటి భద్రతా నియమాలను సూచిస్తూ మహిళలు ముగ్గులు వేశారు. అనంతరం విజేతలు మౌనిక, సంయుక్త, అనితకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంవీఐలు రమేశ్‌రాథోడ్, వేణుగోపాల్, కిశోర్‌బాబు, ఏఎంవీఐ ఉదయ్ శ్రావ్య, సిబ్బంది రామకృష్ణ, నర్మద, నరేందర్ పాల్గొన్నారు. కమలాపూర్ బస్టాండ్‌లో పుల్ల ఫ్యామిలీస్ చారిటీ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలు ఉప్పల్ గ్రామానికి చెందిన నందికొండ అనూష (మొదటి బహుమతి)కు రూ.10వేల విలువైన పట్టుచీర, కమలాపూర్‌కు చెందిన పుల్ల హేమలత రెండో బహుమతి, మౌటం లావణ్య మూడో బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ పుల్ల శ్రీనివాస్, సీఐ సంజీవ్, రిటైర్డ్ ఏసీపీ సంజీవరావు, పుల్ల వినోద్‌కుమార్, పుల్ల శోభన్, పుల్ల కుమారస్వామి, పుల్ల హెడ్‌వర్డ్, హైమ, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు. శాయంపేట మండలంలోని పలు పాఠశాలల్లో కైట్స్, రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మాధవి, పృథ్వీ పాల్గొన్నారు.

బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి

వరంగల్, నవంబర్ 2 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డిని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శుక్రవారం ప్రకటించారు. 34ఏళ్లు ఉపాధ్యాయుడిగా, పీఆర్టీయూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా ఆయన పనిచేశారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. అప్పటి నుంచి ఆయన పార్టీలో వివిధ హోదాల్లో క్రియాశీలకంగా పని చేస్తున్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

కాజీపేట, జనవరి 10 : ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురైన ఓ యువతి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దర్గా కాజీపేటలోని శాస్త్రీనగర్‌లో శుక్రవారం జరిగింది. కాజీపేట ఎస్సై లవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శాస్త్రీనగర్‌కు చెందిన తాళ్ల రేణుక కూతురు శ్రీవల్లి (19) 2024లో ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయింది. తిరిగి సప్లమెంటరీ రాసినా ఉత్తీర్ణత సాధించలేదు. అప్పటి నుంచి శ్రీవల్లి మానసికంగా బాధపడుతుండేది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొన్నది. మృతురాలి నానమ్మ ఎల్లమ్మ ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ ఉరేసుకుని ఉండడం చూసి అరవడంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చి కిందికి దింపారు. తన కూతురు శ్రీవల్లి ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నదని ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశామని ఎస్సై చెప్పారు.

కాజీపేటలో బైక్ మాయం

కాజీపేట, జనవరి 10 : కాజీపేట రైల్వే క్వార్టర్స్‌లో ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుక పోయిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట రైల్వే ఎలక్ట్రికల్ లోకో షెడ్డులో అమ్ముల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తూ ఈఎల్ఎస్ రైల్వే క్వార్టర్స్‌లో నివసిస్తున్నాడు. అమ్ముల్ గురువారం రాత్రి విధులు ముగించుకుని వచ్చి బైక్‌ను తన క్వార్టర్స్ ముందు ఉంచాడు. తెల్లవారేసరికి గుర్తు తెలియని వ్యక్తులు తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను అపహరించుక పోయినట్లు తెలిపాడు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 10 : హనుమకొండ టౌన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలోని అడ్వకేట్స్ కాలనీ, హంటర్‌రోడ్డు, భీష్మనగర్, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఏరియాల్లో విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. గోపాల్‌పూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, యాదవనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో 9.30 నుంచి 11 గంటల వరకు, ఆర్‌ఈసీ సబ్‌స్టేషన్ పరిధిలో 9 నుంచి 11గంటల వరకు, సోమిడి సబ్‌స్టేషన్ పరిధిలో 9 నుంచి 11 గంటల వరకు, మడికొండ సబ్ స్టేషన్ పరిధిలో 10 నుంచి 11:30 గంటల వరకు, రాంపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో 10 నుంచి 11:30 గంటల వరకు, కడిపికొండ సబ్ స్టేషన్ పరిధిలో 9.30 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

శాయంపేట : శాయంపేట మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చందులాల్ తెలిపారు. శాయంపేట, కొప్పుల పరిధిలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

మావోయిస్టు నేత తల్లికి దుస్తులు అందజేస్తున్న డీసీపీ షేక్ సలీమా

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

సెంట్రల్‌జోన్ డీసీపీ షేక్ సలీమా

హసన్‌పర్తి, జనవరి 10 : మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా సూచించారు. గ్రేటర్ రెండో డివిజన్ వంగపహాడ్‌కు చెందిన మావోయిస్టు నేత మందా రూబెన్ అలియాస్ మంగన్న 40ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండగా, ఆయన కుటుంబాన్ని శుక్రవారం డీసీపీ పరామర్శించారు. రూబెన్ తల్లి చంద్రమ్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సీపీ అంబర్ కిశోర్ ఝా పంపించిన దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ పార్థసారథి, సీఐ చేరాలు, ఎస్సై రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భీమదేవరపల్లి, జనవరి 10 : మండలంలోని మల్లారం గ్రామ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మిడిదొడ్డి స్వామిరాజు(46) మృతిచెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. వేలేరు మండలంలోని ఇచ్చులపల్లి గ్రామానికి చెందిన స్వామిరాజు వ్యవసాయ పనులు ముగించుకుని హనుమకొండలో చదువుతున్న తన పిల్లలను సంక్రాంతి సెలవులకు ఇంటికి తీసుకొచ్చేందుకు మిడిదొడ్డి రమేశ్‌తో కలిసి బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మల్లారం వద్ద కొత్తకొండ నుంచి అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ వెనుకభాగం స్వామిరాజుకు తగిలింది. దీంతో బైక్ అదుపుతప్పి వెనుకాల వస్తున్న కారుకు తగిలి ఇద్దరు కిందపడ్డారు. స్వామిరాజు అపస్మారక స్థితిలో ఉండడంతో వెంటనే రమేశ్ 108కి సమాచారం అందించాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ స్వామిరాజు మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూరు ఎస్సై సాయిబాబు తెలిపారు.

విద్యుదాఘాతంతో కూలి..

విద్యుదాఘాతంతో కనుకం నాగయ్య(65) మృతిచెందిన ఘటన ముస్తఫాపూర్‌లో జరిగింది. నాగయ్య కొంతకాలంగా బొక్కల ఇంద్రసేనారెడ్డి వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడు. దినచర్యలో భాగంగా నాగయ్య వ్యవసాయక్షేత్రం వద్దకు వెళ్లాడు. మక్కజొన్న పంటకు నీరు పారిస్తున్న క్రమంలో విద్యుత్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటన స్థలానికి ఎస్సై సాయిబాబు చేరుకుని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.

NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ తిరుపతిరెడ్డి

ఏకశిలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

హసన్‌పర్తి, జనవరి 10 : పెంబర్తిలోని ఏకశిల టెక్నో పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగవల్లులు వేసి, పతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఈ పండుగలు నిర్వహించడం వల్ల చిన్నారులకు మన సంస్కృతీసంప్రదాయాలు తెలుస్తాయన్నారు. డైరెక్టర్ గౌరు సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణరాజు, రాంప్రసాద్, పవన్, శ్రీనివాస్, వీరేశం, ధనలక్ష్మి, కీర్తన, మాధవి పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

న్యూశాయంపేట, జనవరి 10 : కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన యూత్ ఫెస్టివల్‌లో హంటర్ రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీల్లో ఎస్ తేజస్విని, పోస్టర్ ప్రజెంటేషన్‌లో కే స్ఫూర్తి, పాటల పోటీల్లో కేజియా, పేట్రియాటిక్ గీతాల్లో శ్రావణి విజయం సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ మాలతి, రాధిక, శైలజ ప్రశంసించారు.

ఘనంగా శివానీ కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకలు

హసన్‌పర్తి, జనవరి 10 : శివానీ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకలు చింతగట్టు క్యాంపులోని ఎంటీఆర్ గార్డెన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేటర్, సైకాలజిస్ట్ గంప నాగేశ్వర్‌రావు హాజరై విద్యార్థులకు సక్సెస్ ఎలా సాధించాలో దిశానిర్దేశం చేశారు. కళాశాల కరస్పాంటెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎప్పటికప్పుడు స్కిల్ డెవలప్ చేసుకుంటూ ముందుకు పోవాలన్నారు. కాగా, విద్యార్థు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్లు జీ సురేందర్‌రెడ్డి, వీ చంద్రమోహన్, టీ రాజ్‌కుమార్, ఎన్ రమేశ్, ఏ మురళీధర్, సంతోశ్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి

మడికొండ, జనవరి 10 : నగరానికి ముఖద్వారంగా ఉన్న మడికొండను అద్భుతంగా తీర్చిదిద్దుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. 64వ డివిజన్ మడికొండలో స్మార్ట్‌సిటీ నిధుల నుంచి కేటాయించిన రూ.3.50కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు, 44వ డివిజన్ భట్టుపల్లిలో రూ.18లక్షలతో పద్మశాలి శ్మశాన వాటిక పనులకు ఆయన మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే మరో శ్మశాన వాటికలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.కోటి 50లక్షలతో బస్తీ దవాఖాన మంజూరు చేయించామని, త్వరలోనే స్థల సేకరణ చేపట్టి పనులను ప్రారంభిస్తామన్నారు. మడికొండ పెద్ద చెరువును సుందరీకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మేయర్ మాట్లాడుతూ.. డంపింగ్‌యార్డును తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, జలగం అనిత, నాయకులు కుర్ల మోహన్, పైడిపాల రఘుచందర్, శ్రీనివాస్ రెడ్డి, నీలం రజిని, బైరి లింగమూర్తి, తొట్ల రాజు, వస్కుల నాగరాజు, జలగం రంజిత్‌రావు, రాజారపు స్వామి, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

తరగతి గది నిర్మాణానికి రూ. 5 లక్షల విరాళం

వరంగల్, జనవరి 10 : ఏవీవీ పాఠశాలలో తరగతి గది నిర్మాణానికి పూర్వ విద్యార్థులు రూ. 5 లక్షల విరాళం అందజేశారు. శుక్రవారం ఏవీవీ పాఠశాలలో బరుపాటి గోపి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూసం గోవిందరావు, కూసం మాధవరావు విద్యాసంస్థల కరస్పాండెంట్ చందా విజయకుమార్‌కు అందించారు. ప్రిన్సిపాల్ భజేందర్‌రెడ్డి, ఏవీవీ విద్యాసంస్థల పాలకవర్గ సభ్యులు ప్రొఫెసర్ ఎస్‌వీఎస్ శర్మ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మగాని రవీందర్‌రెడ్డి, అడవాల గిరిధర్, కేఎంసీ ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కొడిమ్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ

దామెర, జనవరి 10 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ నోట్‌బుక్స్, బ్యాగులను శుక్రవారం అందజేశారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేశ్‌కుమార్, రవీందర్ పాల్గొన్నారు. అలాగే ఊరుగొండ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మాజీ వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

24 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

ఐనవోలు, జనవరి 10 : మండలంలోని రాంగనర్, ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. రాంగనర్‌లో 5 క్వింటాళ్లు, ఒంటిమామిడిపల్లిలో 19 క్వింటాళ్ల బియ్యాన్ని ట్రాలీలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. బోనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన నరసింహ, భూక్యా జయేందర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిట్‌లో టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ ఈవెంట్

నిట్‌హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : నిట్‌లో టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ ఈవెంట్ నిర్వహించారు. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిధులు సమకూర్చినట్లు నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సబుధి తెలిపారు. ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లు శిరీష్ సోనవానే, కేఎస్ రాజ్‌మోహన్, సారంగ్ గుంఫేకర్, సురేంద్ర గోథర్వాల్ పాల్గొన్నారు.

15న కేయూకు సెలవు

హనుమకొండ చౌరస్తా, జనవరి 10 : కనుమ పండుగను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 15న కాకతీయ యూనివర్సిటీకి సెలవును ప్రకటిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి సర్క్యులర్ విడుదల చేశారు. ఆ రోజుకు గాను మార్చి 8న పని దినంగా ప్రకటించారు.